ప్రజాశక్తి
శనివారం 29 నవంబర్ 2025
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

కానరాని శతాబ్ది వేడుకల కళ

ఆంధ్రా యూనివర్సిటీ (ఫైల్)

- తూతూ మంత్రంగా కార్యక్రమాలు
- ఎయుపై నిర్లక్ష్యమేలా ?
- సగం ఏడాది గడిచినా సందడి కరువు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శతాబ్ది వేడుకల కళ నేటికీ కానరావడం లేదు. ఎయు శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ ఏడాది ఏప్రిల్ 26న ఏడాది పొడవునా వేడుకలు నిర్వహిస్తామని అట్టహాసంగా ప్రకటించినా అది ఉత్తి మాటగానే మిగిలిపోయింది. ప్రకటన చేసి అర్ధ సంవత్సరం దాటినా ఈ ఉత్సవాల కళ కానరావడం లేదు. ప్రారంభ వేడుక తర్వాత అనుకున్నంత వేగంగా, పెద్ద ఎత్తున కార్యక్రమాలు ముందుకు సాగడం లేదనే చర్చ తాజాగా సాగుతోంది.

వాస్తవానికి ఏప్రిల్ 26న శతాబ్ది వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీచ్ రోడ్డులో వాక్‌థాన్ నిర్వహణ, ఎయు కన్వెన్షన్ హాల్‌లో అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఐఐటి పాలక్కాడ్ డైరెక్టర్ ఆచార్య ఎ.శేషాద్రి శేఖర్, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఎయు విజన్ డాక్యుమెంట్, శతాబ్ది ఉత్సవాల లోగోను ఆవిష్కరించారు. ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ అకడమిక్, మౌలిక వసతులు, పరిశోధన రంగాల్లో ఎయును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని, ఏడాది పొడవునా జరిగే వేడుకలకు నోబెల్ బహుమతి గ్రహీతలను కూడా ఆహ్వానిస్తామని తెలిపారు.

గత ఆరు నెలల్లో నిర్వహించిన కార్యక్రమాలు

శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రారంభ వేడుక అనంతరం యూనివర్సిటీ కొన్ని కార్యక్రమాలను నిర్వహించింది. గ్రామీణ అనుసంధానం కార్యక్రమాన్ని నవంబర్‌లో ప్రారంభించారు. ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించడానికి అధికారులు, ఫ్యాకల్టీ సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులను కలుసుకున్నారు. 'అవర్ డిపార్టుమెంటు అవర్ ఫ్యామిలీ' థీమ్‌తో కార్యక్రమాన్ని మిగతా 2లో..

మెమొరీ క్లినిక్ ప్రారంభ కార్యక్రమంలో వాణి, సంధ్యాదేవి తదితరులు

కెజిహెచ్‌లో 'మెమొరీ క్లినిక్' ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్ న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో ఈసాయి ఫార్మా సౌజన్యంతో డిపార్ట్మెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మెమొరీ క్లినిక్' శుక్రవారం ప్రారంభమైంది. జ్ఞాపకశక్తి మందగించడం, మతిమరుపు (డిమెన్షియా), అల్జీమర్స్ వంటి మెదడు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు, సలహాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక క్లినిక్‌ను కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎం.సంధ్యా దేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే జ్ఞాపకశక్తి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ మెమొరీ క్లినిక్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉ పయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంధ్యా దేవి మాట్లాడుతూ న్యూరాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఎస్.గోపి నేతృత్వంలో ఈ క్లినిక్ మెదడు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించగలదని అన్నారు. కార్యక్రమంలో కెజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ బివి.రమణ, సిఎస్ఆర్ఎమ్ఒ డాక్టర్ యు.శ్రీహరి, ఆర్ఎమ్ఒ డాక్టర్ రాజేష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సిహెచ్.సుష్మ, డాక్టర్ కె.మనోజ్ కుమార్, న్యూరాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు. ఈ క్లినిక్ ఏర్పాటుకు సహకరించిన ఈసాయి ఫార్మా ప్రతినిధులు గిరీష్, జోసెఫ్, జగదీష్ కూడా ఈ కార్యక్రమానికి

---

80 కిలోల గంజాయి స్వాధీనం
వార్త 3లో..

దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై ఒత్తిడి పెంచండి
వార్త 2లో..

ఓట్ చోరీపై పోరాటం
వార్త 7లో..

విశాఖలో పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిన వార్తలు 7లో..

నేడు విశాఖకు పవన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విశాఖపట్నంలో నిర్వహించే నేవీ డే ముందస్తు కార్యక్రమాలకు హాజరు కానున్నారు. శనివారం సాయంత్రం సముద్రికలో ఈ కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. డిసెంబర్ 4న నేవీ డే. అందుకు సంబంధించి ముందస్తు కార్యక్రమాలు విశాఖలో చేపట్టారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు బేగంపేట నుండి బయలుదేరి సాయంత్రం 4.30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి షీలానగర్, అటు నుంచి మారుతీ గ్రాండ్ మీదుగా ఈస్టర్న్ నావల్ కమాండ్‌లోని సాముద్రిక ఆడిటోరియానికి చేరుకుంటారు. కార్యక్రమం అనంతరం రాత్రి 8.25 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

రైల్వే డాక్టర్ల సమయస్ఫూర్తి

సకాల స్పందనతో శిశువు క్షేమం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికురాలికి ఆరోగ్య సమస్య రాగానే రైల్వే వైద్యులు తక్షణమే స్పందించి, సమయస్ఫూర్తితో వ్యవహరించి సుఖ ప్రసవం చేయడం పలువురి మెప్పు పొందింది. వారిని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 27న రాత్రి వేళ రైలు నెంబర్ 22838లో ప్రయాణిస్తున్న 24 ఏళ్ల గర్భిణికి నొప్పులు వచ్చాయి. ఆమెకు ప్రీఎక్లాంప్సియా (గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు) ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు రైలు రాత్రి 11:40 గంటలకు చేరుకుంది. అప్పటికే సిద్ధంగా ఉన్న వైద్యులు ప్రయాణికురాలిని స్టేషన్‌లోని గేట్ 1 వద్ద సిద్ధంగా ఉన్న అంబులెన్స్‌లోకి తరలించారు. డివిజనల్ మెడికల్ ఆఫీసర్, వాల్తేరు డివిజన్‌కు చెందిన డాక్టర్ భాషిణి ప్రియాంక, ఆమె బృందం అత్యంత నైపుణ్యంతో అంబులెన్స్ లోపలనే సాధారణ ప్రసవాన్ని రాత్రి 11:57 గంటలకు విజయవంతంగా పూర్తి చేశారు. పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

శిశువుతో రైల్వే వైద్యాధికారి

మొదటి పేజీ తరువాయి..

కెజిహెచ్‌లో 'మెమొరీ క్లినిక్' ప్రారంభం

హాజరయ్యారు. కెజిహెచ్ న్యూరాలజీ విభాగం వైద్యులు వారంలో నిర్దిష్ట రోజుల్లో ఈ క్లినిక్‌లో సేవలు అందిస్తారు. జ్ఞాపక శక్తి సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి కోరారు. ఈ సందర్భంగా ఈసాయి ఫార్మా సంస్థ వారిని అభినందించారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇపిఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులను తక్షణం కేటాయించాలని, ఉక్కును ప్రైవేటీకరణ చేసే అంశాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం విరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.నర్సింగరావు, ప్రొఫెసర్ ఎస్.సూరప్పుడు, వి.రమణ, గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎంపి శ్రీభరత్

దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై ఒత్తిడి పెంచండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ కోస్తా కొత్త రైల్వే జోన్‌కు సంబంధించిన గెజిట్‌పై పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రైల్వే సీనియర్ కార్మిక నాయకులు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక కన్వీనర్ చలసాని గాంధీ కోరారు. ఈ మేరకు విశాఖపట్నం ఎంపి శ్రీభరత్‌కు శుక్రవారం సిరిపురంలోని దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త జోనల్ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసి ఏడాది పూర్తి కావొస్తోందని గుర్తుచేశారు.

వినతులు స్వీకరిస్తున్న ప్రభాకర్‌రావు

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 21 వినతులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 21 వినతులు వచ్చాయని జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో విధిగా నమోదు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు.

కానరాని శతాబ్ది వేడుకల కళ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. సెప్టెంబర్ 5న మాజీ ఉపకులపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ గౌరవార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో ఒక పరిశోధన ప్రయోగశాల ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. ఇతర కార్యక్రమాల విషయానికి వస్తే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, సెమినార్లు నిర్వహించారు. 'క్వాంటం కంప్యూటింగ్', 'సైబర్ క్రైమ్ కంట్రోల్' వంటి అంశాలపై కార్యక్రమాలు జరిగాయి. ఎముక సాంద్రత, రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

ఎయు అభివృద్ధికి, శతాబ్ది వేడుకల విజయవంతానికి పూర్వ విద్యార్థుల సహకారం కీలకమని యూనివర్సిటీ నొక్కి చెప్పింది. వీసీ పిలుపు మేరకు పూర్వ విద్యార్థులు తమ వంతుగా ముందుకు వచ్చారు. ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో పలువురు ప్రముఖులు విరాళాలను ప్రకటించారు. వాయాట్రిస్, గ్లోబల్ క్వాలిటీ ఇన్వెస్టిగేషన్స్ హెడ్‌గా ఉన్న దేవ పురాణం రూ.70 లక్షలు అందించారు. అందులో రూ.50 లక్షలు క్యాంపస్ సుందరీకరణకు, రూ. 20 లక్షలు పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌ల ఏర్పాటుకు కేటాయించారు. ఐఐటి ఢిల్లీ మాజీ డైరెక్టర్, పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ వి.ఎస్.రాజు పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఏర్పాటుకు కృషి చేశారు.

భవిష్యత్ ప్రణాళికలు

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు యూనివర్సిటీ ఒక సమగ్రమైన 'విజన్ డాక్యుమెంట్'ను విడుదల చేసింది. శతాబ్ది మైలురాయికి గుర్తుగా క్యాంపస్‌లో ఒక ప్రత్యేకమైన ఐకానిక్ టవర్‌ను నిర్మించాలని యోచిస్తున్నారు. పరిశోధనలను ప్రోత్సహించడానికి అత్యాధునిక సెంట్రల్ ల్యాబ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయనున్నారు. క్లస్టర్ స్థాయి మెగా ఈవెంట్లు, సెంటెనరీ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్స్, సెంటెనరీ స్టార్టప్ ఛాలెంజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గ్లోబల్ టాప్ 100 ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించడం లక్ష్యంగా కొత్త కోర్సులు, పరిశోధనా కేంద్రాలపై దృష్టి సారిస్తున్నారు.

ఆందోళన కలిగిస్తున్న వరుస సంఘటనలు

వర్సిటీ క్యాంపస్‌లో కొన్ని నెలలుగా వరుసగా జరిగిన సంఘటనలు, పరిపాలనా వైఫల్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థుల నిరసనలు ఒకవైపు, యూనివర్సిటీలో జరిగిన అక్రమ నియామకాలపై వచ్చిన ఆరోపణలు మరోవైపు యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీశాయి. సెప్టెంబర్‌లో బిఎడ్ విద్యార్థి వి.వెంకట సాయి మణికంఠ మృతితో యూనివర్సిటీలో నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. హాస్టల్‌లో అస్వస్థతకు గురైన మణికంఠకు యూనివర్సిటీ డిస్పెన్సరీలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం, అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ వంటి అత్యవసర పరికరాలు అందుబాటులో లేకపోవడం విద్యార్థుల ఆగ్రహానికి కారణమయ్యాయి. విద్యార్థి కుటుంబానికి రూ.కోటి పరిహారం, వీసీ రాజీనామా, డిస్పెన్సరీని తక్షణమే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు వీసీ కార్యాలయాన్ని ముట్టడించారు. అంతకు ముందు జూలైలో హాస్టల్ మెస్‌లలో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లేమి, కనీస వసతులు లేకపోవడంపై కూడా విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ నిరసనలు యూనివర్సిటీ విద్యార్థులకు కనీస వైద్య సౌకర్యాలు, జీవన ప్రమాణాలు అందించడంలో పరిపాలన విఫలమైందని స్పష్టం చేశాయి.

విద్యార్థుల ఆందోళనల మధ్యే యూనివర్సిటీ పరిపాలనపై తీవ్రమైన అక్రమ నియామకాల ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. యూనివర్సిటీలో బోధన, బోధనేతర విభాగాలలో అర్హత, పారదర్శకత లేకుండా కొన్ని నియామకాలు జరిగాయని, దీని వెనుక రాజకీయ, వ్యక్తిగత సిఫార్సులు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రిజర్వేషన్లు, మెరిట్ వంటి నిబంధనలను ఉల్లంఘించారని నిపుణులు, విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. ఈ ఆరోపణలు వీసీ పరిపాలనా వ్యవస్థపై మరింత ఒత్తిడిని పెంచాయి, పరిపాలనా వ్యవస్థలో జవాబుదారీతనం లోపించిందనే అభిప్రాయానికి దారితీశాయి.

వేగం పెంచాల్సిన అవసరముంది !

మొదటి ఆరు నెలల్లో కొన్ని ముఖ్యమైన ప్రారంభ, అకడమిక్ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఏడాది పాటు జరగాల్సిన శతాబ్ది వేడుకలకు అనుగుణంగా ఇంకా పెద్ద ఎత్తున నిరంతరం కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉంది.

నోబెల్ గ్రహీతల ఆహ్వానం, ఐకానిక్ టవర్ నిర్మాణం వంటి ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను సాధించడంలో పరిపాలన వేగం పెరగాలని, పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సంస్థల నుండి విరాళాల సేకరణను మరింత పటిష్టం చేయాలని పలువురు సూచిస్తున్నారు. ఎయు ఘన చరిత్రకు తగ్గట్టుగా మిగిలిన ఆరు నెలల్లోనైనా ఈ వేడుకల కళ విశ్వవిద్యాలయం అంతటా కానరావాలని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఆశిస్తున్నారు.

న్యూరాలజీకి ఇఎంజి యంత్రం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్ర వైద్య కళాశాల పరిధిలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూరాలజీ విభాగంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు రూ.15 లక్షల విలువైన ఎంపీ లాడ్స్ నిధుల నుండి సమకూర్చిన ఇఎంజి (ఎలక్ట్రోమయోగ్రఫీ) యంత్రాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అత్యాధునికమైన ఇఎంజి యంత్రం ద్వారా నాడీ కండరాల సంబంధిత వ్యాధులకు సంబంధించిన నాడీ కండరాల వ్యవస్థ, జిబి.సిండ్రోమ్, మస్క్యులర్ డిస్ట్రోఫీ రోగ నిర్ధారణ మరింత మెరుగవుతుందని, తద్వారా విశాఖపట్నం, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద రోగులకు ఉచితంగా సేవలు దక్కుతాయన్నారు. ఇఎంజి పరీక్ష ఖరీదు సాధారణంగా రూ.5 వేలు వరకు ఉంటుందని, అయితే, కెజిహెచ్‌లోని ఈ నూతన సౌకర్యాన్ని పేద రోగులకు ఉచితంగా అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ సౌకర్యం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మెరుగైన నాడీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎం.సంధ్యా దేవి పాల్గొన్నారు. వారు నూతన యంత్రం ఆవశ్యకతను, దాని వల్ల రోగులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కెజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.వి.రమణ, సిఎస్ఆర్ ఎమ్ఒ డాక్టర్ యు.శ్రీహరి, ఆర్ఎమ్ఒ డాక్టర్ ఎ.రాజేష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సిహెచ్.సుష్మ, డాక్టర్ కె.మనోజ్ కుమార్, న్యూరాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇఎంజి యంత్రం ప్రారంభోత్సవంలో ఎంపి బాబూరావు

ఇఎంజి యంత్రం ప్రాముఖ్యత

ఇఎంజి కండరాలు, వాటిని నియంత్రించే నాడీ కణాల (మోటార్ న్యూరాన్స్) ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగించే ఒక ముఖ్యమైన పరీక్ష. ఈ కొత్త యంత్రం వేగవంతమైన, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణకు సహాయపడుతుంది. ఇది నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగుల చికిత్సలో కీలకమైన పురోగతి. ఈ నూతన పరికరం కెజిహెచ్ న్యూరాలజీ విభాగం వైద్య సేవలను మరింత విస్తృతం చేయనుందని న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గోపి తెలిపారు.

నేడు వెదురు పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : అడ్డతీగల వైటిసీలో రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం మండలాల వారికి వెదురు పెంపకంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరావు తెలిపారు. శిక్షణలో భాగంగా రాజవొమ్మంగి మండలంలోని 15 పంచాయతీల్లో 34 గ్రామాల నుండి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వీసా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, వివో ప్రెసిడెంట్ హాజరుకావాలని కోరారు

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.263/2023 IN OS.1292/2021

Between:
Sri Vasupalli Dhanaraju
... Decree Holder
And:
Smt. Dooda Lakshmi and others
... Judgment Debtors

To
J.Dr.2: Smt. Chepala Satya,
D/o Late Nooka Raju,
W/o Chepala Mahesh,
Tikkavanipalem,
Dalayyapalem Post,
Parawada Mandal,
Anakapalli- 531021

NOTICE

Please take summons that the above named Plaintiff has instituted the above suit against the defendant for recovery of amount due under the promissory note and for other reliefs, and the same stands posted to **15.12.2025** for your appearance on that day at **10-30 AM.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

(N. SESHU KUMAR)
Advocate
Flat No.203 &204
R.K. Towers,
Krishna Gardens,
Visakhapatnam

జెడ్‌సి తీరుపై నిరసన

క్లాప్ వాహనాలు నిలుపుదల

డ్రైవర్ల నిరసనతో నిలిచిపోయిన క్లాప్ వెహికల్స్

ప్రజాశక్తి-గాజువాక. : జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ బి. శేషాద్రి తీరును నిరసిస్తూ జోన్ పరిధిలోని క్లాప్ వాహనాల డ్రైవర్లు శుక్రవారం విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. తమను తరచూ వ్యక్తిగత దూషణకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం నాతయ్యపాలెంలో క్లాప్ వెహికల్ డ్రైవర్‌ను కాళ్లతో తంతాననిఅసభ్యంగా దూషించారని, మరోచోట వేరే డ్రైవర్‌ను కూడా వ్యక్తిగతంగా దూషించారన్నారు. దీనిపై చెత్త సేకరణకు వెళ్లకుండా 120 డ్రైవర్లు నరిసన చేపట్టారు. డ్రైవర్లను అసభ్యకరంగా దూషించిన జెడ్‌సి. తమకు క్షమాపణ చెప్పే వరకు, వాహనాలు తిప్పేది లేదని 120 మంది భీష్మించారు. దీంతో గాజువాక జోన్‌లో చెత్త సేకరణ జరగలేదు. ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోయింది.

సిఎం సహాయ నిధి సాయం అందజేత

చెక్కును అందజేస్తున్న ఎంపి శ్రీభరత్

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు. టిఐసి పాయింట్ ప్రాంతానికి చెందిన సబ్బిశెట్టి అనూష పుట్టి మూగ, చెవిడితో బాధపడుతుంది. వినికిడి మిషన్ అమర్చేందుకు తగిన ఆర్థిక స్థోమత లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం సబ్బిశెట్టి అనూష, ఆమె తండ్రి కాంతారావుకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన సాయం చెక్కును తనకార్యాలయంలో విశాఖ ఎంపి శ్రీభరత్ అందజేశారు. వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- సీతమ్మధార: ప్రభుత్వ వైద్యకళాశాలలను పిపిపి విధానంలో ప్రయివేటీకరణను నిరసిస్తూ 54వ వార్డు ఊర్వశి జంక్షన్ గౌరీ డిగ్రీ కళాశాల వద్ద వైసిపి విశాఖ జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు కర్రి రామారెడ్డి, 54వ వార్డు బూత్ కన్వీనర్ నమ్మి శంకర్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు సంతకాలు స్వీకరించారు.వార్డు అధ్యక్షులు కడితి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు కోనాడ రాంబాబు రమణమ్మ, 48వ వార్డు అధ్యక్షులు డొప్ప శ్రీను, దిలీప్, అచ్యుతరావు, మోహన్, జి.బాల్‌రెడ్డి, కర్రి ఆదిరెడ్డి, వి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు

మాధవధార తోటలకు నిప్పు

ప్రజాశక్తి- మాధవధార :మాధవధారలో జలధారకు వెళ్లే మార్గంలో మాధవధార నుంచి ఉడా కాలనీకి వెళ్లే దారిలో తోటలలో చెట్లకు, వ్యర్థాలకు శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియనివ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో దట్టమైన పొగ కమ్ముకుని, పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. అదే సమయంలో అటుగా విధులు నిర్వహిస్తున్న విఆర్‌ఒ రవి చూసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

జలధార వద్ద అల్లరి మూకలు మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్నారని, వారే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పోలీసుల నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

సేవాభావంతో నర్సింగ్ వృత్తిలో రాణింపు

ప్రతిజ్ఞ చేస్తున్న నర్సింగ్ విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : సహనం, సేవాభావంతో నర్సింగ్ వృత్తిలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఐఎన్‌హెచ్‌ఎస్ కల్యాణి ప్రిన్సిపాల్ మాట్రాన్ కల్నల్ లలికుట్టి థామస్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన నర్సింగ్ వృత్తి ప్రతిజ్ఞ కార్యక్రమంలో మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య రంగం విస్తరిస్తున్న కొద్దీ నర్సింగ్ వృత్తికి డిమాండ్ పెరుగుతుందని, దీనికి ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు లభిస్తున్నాయన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్ వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ నర్సింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం గీతం లక్ష్యమన్నారు. రోగులకు స్వస్థత చేకూర్చడంలో నర్సింగ్ సేవలు కీలకమని, వృత్తిలో సహనం, ప్రేమతో వ్యవహరించేవారు రాణిస్తారన్నారు. గీతం నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశన్ బాలు మాడ్లాడుతూ ఆంధ్ర, కేరళ, తమిళనాడు, ఒడిశా, మణిపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే కాక నేపాల్ వంటి దేశాలనుంచి వచ్చిన విద్యార్థినులు గీతంలో నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చి డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు, జిమ్‌సర్ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ విశ్వకల్యాణ్, నర్సింగ్ సహయ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వృత్తిని అంకితభావంతో చేపడతామనినర్సింగ్ విద్యార్థులు కొవ్వొత్తులతో ప్రతిజ్ఞ చేశారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రామచంద్ర నగర్‌లో వైద్యశిబిరం

ప్రజాశక్తి- గాజువాక : చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా శుక్రవారం రామచంద్రనగర్‌లో వైద్యశిబిరం ఈ సందర్భంగా మానవ హక్కుల కమిటీ సెక్రటరీ మంత్రి శ్యామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్.వి.రమణ, స్టీల్ సిటీ విద్యాసంస్థలు ఉపాధ్యక్షులు.మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ, కొన్నేళ్లుగా చైతన్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలతోపాటు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్కాపురం వాసవి దంత వైద్యశాల వైద్యులు జె.వాసవి,.శిల్పా శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రాధ, ఎనెస్‌ఎస్ పిఒ రమాదేవి పాల్గొన్నారు.

రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సహకార వ్యవస్థతో ప్రయోజనం

బహుమతి స్వీకరిస్తున్న విద్యార్థిని షాలిని

ప్రజాశక్తి -గాజువాక : సహకార రంగంతోనే ప్రజలకు ఉపయోగమని విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ స్టాలిన్ అన్నారు. విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కణితి జిల్లా పరిషత్ హైస్కూల్లో సహకార వ్యవస్థ వల్ల ఉపయోగాలు అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బ్యాంకులో సభ్యులు, వారి పిల్లలకు టెన్త్ ఇంటర్ అపై చదువుల్లో మెరిట్ సాధించిన వారికి మెరిట్ స్కాలర్‌షిప్‌లు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలకు 55 మంది విద్యార్థులు హాజరు కాగా, ఇంగ్లీష్ మీడియంలో ముగ్గురు విద్యార్థులు, తెలుగు మీడియంలో ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బ్యాంకు. జోనల్ మేనేజర్ తిరుమలరావు, బ్యాంకు మేనేజర్ వాసు, స్కూలు ప్రధానోపాధ్యాయులు నరసింగరావు పాల్గొన్నారు.

టెన్త్‌లో మెరుగైన ఫలితాల సాధన లక్ష్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం: టెన్త్‌లో మెరుగైన ఫలితాల సాధనే గ్రామసందర్శన లక్ష్యమని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఇ.భవానీ అన్నారు. శుక్రవారం జివిఎంసి మూడో వార్డులో గ్రామ సందర్శనలో హెచ్‌ఎం భవానీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. విద్యార్థుల ప్రగతిని వివరిస్తూనే మంచి మార్కులతో పాసవ్వడానికి చేపట్టాల్సిన కార్యాచరణను తల్లిదండ్రులకు వివరించారు ప్రతి విద్యార్థి ఉదయాన్నే నిద్ర లేచి చదివేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు

భీమిలిలో గ్రామ సందర్శనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

తగరపువలస : ప్రభుత్వ ఆదేశాల మేరకు చిట్టివలస జిల్లా పరిషత్ బాలికలు ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం గ్రామ సందర్శన చేశారు. టెన్త్ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులతో వారి ఇళ్లకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. పిల్లల విద్యాస్థాయిని వారికి వివరించి చెప్పి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధనకు సూచనలు చేశారు ఇంటి వద్ద పిల్లలకు చదువుకునే వాతావరణం కల్పించాలని, పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలు దరిచేరకుండా చూడాలన్నారు కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ జ్యోతి ఆధ్వర్యంలోఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామసందర్శనలో పాల్గొన్నారు.

తగరపువలస : భీమునిపట్నం మండలం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు లక్ష్మీపురం. సింగన బంధ గ్రామాల్లో ఇండ్లను సందర్శించి విద్యార్థులు ఏ విధంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారో తల్లిదండ్రులతో మాట్లాడారు. ఎస్ .ఏ .వన్ లో వచ్చిన మార్కులను తెలియజేసి పలు సూచనలు చేశారు. విద్యార్థులు రాత్రి 9 గంటల వరకు చదివి ఉదయం 5 గంటలకు లేచి చదవాలని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు టీవీ సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతం శెట్టి సత్య రావు. ఉపాధ్యాయులు రేఖ.అప్పారావు .కే.ఆ.ర్ఎ.స్ పట్నాయక్ .చి ల్ల.వెంకటరెడ్డి. వి .శ్రీనివాసరావు ఆర్ .అప్పలరాజు విద్యార్థు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

ఆటో, బైక్ ఢీకొని పలువురికి గాయాలు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని కందిపూడి జంక్షన్‌లో శుక్రవారం ఉదయం ఆటో బైక్ పరస్పరం ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. మాడుగుల గ్రామానికి చెందిన పలువురు అనకాపల్లి రైల్వే స్టేషన్‌కి ఆటోలో వెళుతున్నారు. పొట్టిదొర పాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కందిపూడి అత్తవారింటికి వచ్చి తమ ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తూ కందిపూడి జంక్షన్‌కు సమీపంలో వేగంగా రావడంతో ఆటో, బైక్ పరస్పరం ఢీకొట్టాయి. ఆటో బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న పలువురు వ్యక్తులు గాయపడ్డారు. బైక్ రోడ్‌కు దూరంగా జారిపోయింది. కందిపూడి గ్రామానికి చెందిన మొల్లి భరణి ప్రసాద్ ఈ ఘటనకు సమీపంలో నిలబడడంతో ఢీకొన్న వాహనాలు భరణి ప్రసాద్‌పై పడటంతో కాలుకు గాయాలయ్యాయి. వీరిని అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

80 కిలోల గంజాయి స్వాధీనం

- నలుగురు నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని వెల్లంకి ప్రాంతంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అందిన సమాచారం మేరకు సిఐ వాసు నాయుడు ఆదేశాలలో ఎస్సై శివ సిబ్బందితో కలిసి కంచరాపు కల్లాలు ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కారులో గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్న నలుగురిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితులు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కోర్ర శ్రీను, దుక్కరి రమణమూర్తి, వంథల సూరిబాబు, తూర్పుగోదావరి జిల్లా చెందిన సోమిశెట్టి లోవరాజుగా గుర్తించారు. నిందితుల నుంచి 80 కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులను భీమిలి 15వ అదనపు మెట్రో కోర్టుకు తరలించారు. సీఐ వాసు నాయుడు పర్యవేక్షణలో ఎస్ఐ శివ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఓ వ్యక్తిని శుక్రవారం ఢీ కొట్టింది. దీంతో ఆ వ్యక్తికి గాయలయ్యాయి. వ్యక్తిని ఢీకొన్న బస్సు డ్రైవర్ ఆపకుండా వెళుతుండగా స్థానికులు గమనించి బస్సును అడ్డుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. గాయపడ్డ వ్యక్తిని చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి కుడికాలుకు తీవ్ర గాయమైంది.

10 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-చీడికాడ:అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సతీష్ హెచ్చరించారు. మండలలోని మంచాలు వద్ద తన సిబ్బందితో తనిఖీల్లో భాగంగా 10 అక్రమ మద్యం బాటిల్స్‌తో పాడేరు మండలం అయినాడ గ్రామానికి చెందిన తంబిల్లి చిట్టిబాబుని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ అన్నారు.

కెమెరా చోరీ కేసు ఛేదన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెంలోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22న జరిగిన వివాహ వేడుకలో ఫొటోగ్రాఫర్ మొహమ్మద్ ఈశాక్ నుండి చోరీకి గురైన కెమెరా కేసును ఎంవిపి క్రైమ్ పోలీసులు ఛేదించారు. ద్వారకా సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు శుక్రవారం ఆ వివరాలను వెల్లడించారు. డయాస్ మీద ఉంచిన సుమారు రూ.లక్షా 50 వేలు విలువైన కెమెరా, ఇతర పరికరాలు తస్కరణకు గురయ్యాయి. ఫిర్యాదు నమోదు కాగానే పోలీసులు సిసి కెమెరాలను పరిశీలించారు. నేరానికి పాల్పడింది ఇద్దరు మైనర్లని గుర్తించారు. ఎంవిపి క్రైమ్ ఎస్ఐ టి.రవి కుమార్ నేతృత్వంలోని బృందం ఈ నెల 27న ఇసుకతోట జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుంది. చోరీ అయిన కెమెరా, మెమొరీ కార్డుతో సహా మొత్తం రూ.1.5 లక్షలు విలువైన సొత్తును, మరో రెండు పాత కేసుల సొత్తును రికవరీ చేసింది. మైనర్లు కావడంతో వారిపై జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు చక్రధరరావు తెలిపారు.

ముగిసిన బిజినెస్ ఇన్నోవేషన్స్ సదస్సు

సర్టిఫికెట్లను అందజేస్తున్న గీతం విసి

ప్రజాశక్తి-మధురవాడ : సుస్థిర సమాజాభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. గీతం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా ముగింపు సదస్సులో పాల్గొని సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రస్తుత కాలంలో సరికొత్త వాణిజ్య నమూనాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.

స్టార్టప్ సంస్కృతి పెరుగుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, నిర్వాహక కమిటి చైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు, అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్, హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటెల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న, సదస్సు సహ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ పాల్గొని ప్రసంగించారు. దేశ విదేశాల నిపుణులు పెద్ద ఎత్తున సదస్సులో పాల్గొన్నారు. వాణిజ్యరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం, డిజిటల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సులో చర్చించారు.

21మందికి కంటి ఆపరేషన్లు

కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారితో కోరమండల్ ప్రతినిధులు

ప్రజాశక్తి- ములగాడ : కోరమండల్ ఇంటర్నేషనల్ సౌజన్యంతో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో ఎంపికైన 21 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించి, వారిని ఇళ్లకు చేర్చారు. ఈ నెల 16న ములగాడలో కోరమండల్ సిఎస్ఆర్ సేవా కార్యక్రమాల్లో భాగంగా నేత్ర వైద్యశిబిరం నిర్వహించగా, పలువురు రోగులకు కంటిపరీక్షలు అనంతరం మందులు అందజేశారు. అప్పట్లో ఆపరేషన్లు అవసరమైన 16మందిని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి, వారిని వారి సొంతిళ్లకు ప్రత్యేక బస్సులో చేర్చారు. కంటిరోగుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకున్న కోరమండల్ యాజమాన్యాన్ని ములగాడ గ్రామకమిటీతోపాటు రోగులు ధన్యవాదాలు తెలిపారు.

ఉల్లాసంగా ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-తగరపువలస: విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు పట్టుదలతో కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు చిట్టివలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్ డే వేడుకలు ఉల్లాసభరిత వాతావరణంలో సాగాయి. కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీవాణి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలరన్నారు.. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చోడవరం డిగ్రీ కళాశాల జువాలజీ అధ్యాపకురాలు డాక్టర్ వి. రత్నభారతి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలరని సూచించారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వేడుకలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

లేబర్ కోడ్స్‌పై కార్మికాగ్రహం

• సిఐటియు ఆధ్వర్యాన నోటిఫికేషన్ పత్రాల దగ్ధం

ప్రజాశక్తి- మాధవధార : కార్మికులకు మరణ శాసనంలాంటి లేబర్ కోడ్స్‌ను కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చి యాజమాన్యాలకు కట్టుబానిసలను చేయాలని చూస్తోందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 51వ వార్డు నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టి, నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ అధ్యక్షుడు ఎస్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌లో పారిశ్రామిక వివాదాల చట్టాన్ని కోల్పోయామని, సమ్మె హక్కు, పని భద్రత, ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెనక్కు తీసుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ శక్తులు, బడా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు, లబ్ధి చేకూర్చేలా ఉన్న లేబర్ కోడ్స్‌తో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 51వ వార్డు నాయకులు దేవి, లక్ష్మి, సోములమ్మ, పాపారావు, భద్ర, పోలయ్య , కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు..

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఖైదీలకు చట్టపరమైన సేవలపై అవగాహన

జైలులో ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి సన్యాసినాయుడు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు శుక్రవారం సందర్శించారు. ఖైదీలకు చట్టపరమైన సేవలు, జైలు క్లినిక్ పనితీరు, ఆహారం, సౌకర్యాలను పరిశీలించారు. జైలు వాసుల హక్కులు, మానవ హక్కులు, ఉచిత చట్ట సహాయం పొందే విధానాలు, లోక్ అదాలత్‌ద్వారా వివాదాల స్థిరీకరణ, బెయిల్, ప్రమాద స్వేచ్ఛా పిటిషన్లు మున్నగు విషయాలపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన వాసులకు పేరా లీగల్ వాలంటీర్లు ద్వారా డిఇఎస్ఎ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఏమైనా కష్టాలు, హక్కుల ఉల్లంఘనలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జైలు సూపరెంటెండెంట్ ఎం.మహేష్ బాబు, డిప్యూటి పర్యవేక్షణాధికారులు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రూ.98.52లక్షలతో వార్షిక రుణ ప్రణాళిక

ప్రజాశక్తి-పద్మనాభం. డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికస్వావలంభన సాధించాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు మేనేజర్ బి.వైదేహి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వెలుగు కార్యాలయంలో జరిగిన మూడో రోజు కార్యక్రమంలో రేవిడి గ్రామపంచాయతీ రౌతులపాలెం గ్రామైక్య సంఘం పరిధిలోని 35 సంఘాలకు రూ. 98.52 లక్షలలో వార్షిక రుణ ప్రణాళిక రూపొందించి ప్రతిపాదించినట్లు వెల్లడింఆచరు. ఈసందర్భంగా డిఆర్‌డిఎ ప్రాజెక్టు మేనేజర్ బి వైదేహి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామైక్య సంఘాలూ ఇటువంటి వార్షిక రుణ ప్రణాళికలను రూపొందించి నివేదించాలన్నారు ప్రణాళికలో మహిళా సంఘాలకు చెందిన సభ్యులకు 8 రకాల అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మానస, గ్రామ సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ఎపిఎం బి వెంకటరమణ, ఎల్‌సిసి కృష్ణమూర్తి పాల్గొన్నారు

మాట్లాడుతున్న డిఆర్‌డిఎ ప్రాజెక్టు మేనేజర్ వైదేహి

ప్రోస్టేట్ కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : ఊపిరితిత్తుల క్యాన్సర్ తరువాత పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ కేన్సర్ అని రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అభిలాష్ గవర్రాజు తెలిపారు. వృద్ధులలో ఎక్కువగా వచ్చే ఈ కేన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే దీని ద్వారా వచ్చే దుష్ప్రభావాలను తగ్గించవచ్చన్నారు. భారతదేశంలో ఎక్కువగా మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారన్నారు. ప్రోస్టేట్ కేన్సర్ లక్షణాలు తరచూ సాధారణంగా వచ్చే బినైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లాసియా లక్షణాల మాదిరిగానే ఉంటాయన్నారు. వయస్సు, కుటుంబ చరిత్ర, అధిక కొవ్వు పదార్థాలు గల ఆహారం, వ్యాయామం లేకపోవడం, ధూమపానం, మద్యపానం వంటి ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చన్నారు. రోగి ఆరోగ్యం, వయస్సు, వ్యాధి పరిమాణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని చికిత్స అందించాల్సి ఉంటుందన్నారు.

డాక్టర్ అభిలాష్ గవర్రాజు

ఉక్కు పరిరక్షణకు పోరాటం తీవ్రం

ప్రజాశక్తి- సీతమ్మధార : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించి, పబ్లిక్ రంగ సంస్థగా కొనసాగించడానికి వి ప్రజాసంఘాల ఐక్యం చేసి ఉద్యమాలు తీవ్రతరం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం పౌర గ్రంథాలయంలో ఎం మన్మథరావు అధ్యక్షతన విశాఖ జిల్లా ఎఐటియుసి విస్తృతస్థాయిసమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కోడ్స్ రద్దయ్యే వరకు ఎఐటియుసి స్వతంత్రం గానూ, కలిసి వచ్చే అన్ని సంఘాలను ఐక్యం చేసి ఉద్యమం చేయాలని నిర్ణయించారు. రద్దు చేసిన 29 చట్టాల పునరుద్ధరణ, అసంఘటిత రంగ కార్మికులు స్కీమ్ వర్కర్స్ సమస్యలపై నిరంతర పోరాటానికి ఎఐటియుసి శ్రేణులు సిద్ధం కావాలన్నారు. ఆందోళనకు 38 సంఘాల ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-సీతమ్మధార. : రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాలంలో శుక్రవారం పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఎంఇఒలు డి రామారావు, బాలామణి ఆధ్వర్యంలో మండల స్థాయిలో వివిధ పోటీలను నిర్వహించారు. విశాఖ పోర్టు స్టేడియంలో మండల విద్యాశాఖ అధికారి డి రామారావు ఆధ్వర్యంలో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ నందు పోటీలు నిర్వహించారు.

మండల స్థాయి పోటీల్లో విజేతలకు వచ్చేనెల 13, 14 తేదీల్లో డివిజన్ స్థాయిలోనూ, డివిజన స్థాయిలో విజేతలకు వచ్చేనెల 20, 21, 28 తేదీల్లో జిల్లాస్థాయి లోనూ,. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి జనవరి రెండు మూడు నాలుగు తేదీల్లో రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఆటల పోటీల్లో ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

జూపార్కుకు కొత్త నేస్తాలు

ప్రజాశక్తి - ఆరిలోవ: ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలకు కొత్త నేస్తాలు వచ్చాయి. విశాఖ జూ పార్కు. జార్ఖండ్, రాంచీ జిల్లాలోని బిర్సా బయోలాజికల్ పార్కు మధ్య జరిగిన జంతు మార్పిడి విధానం ద్వారా ఇక్కడకు హిమాలయన్ బ్లాక్ బేర్, ఘరియాల్, స్పాటెడ్ డౌవ్, సిల్వర్ ఫీజెంట్ చేరుకున్నాయి. అదేవిధంగా ఇక్కడ నుంచి ఆసియాటిక్ వైల్డ్ డాగ్, బెంగాల్ మానిటర్ లిజర్డ్, బ్లాక్ స్వాన్, వైల్డ్ బోర్, బార్న్ అవుల్, గ్రే పెలికాన్, అలెగ్జాండ్రైన్ పారకీట్ ప్రతిగా భగవాన్ బిర్సా బయోలాజికల్ పార్క్‌కు పంపించారు. ఇప్పటికే ఇందిరాగాంధీ జూ పార్కులో ఒక మగ హిమాలయన్ బ్లాక్ బేర్ ఉందని, తాజాగా వచ్చిన ఒక మగ, ఒక ఆడ హిమాలయన్ బ్లాక్ బేర్‌లు ద్వారా ఇప్పుడు ఒక జంట ఏర్పాటుకు అవకాశం ఉందని జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. అదేవిధంగా స్పాటెడ్ డౌవ్, ఘరియాల్, సిల్వర్ ఫీజెంట్‌ల సేకరణ ద్వారా మరింత సంతతి వృద్ధి చేస్తాయని, దీనిద్వారా సందర్శకులకు ఆకర్షణ పెరుగుతుందని ఆశాభావం వ్యక్త చేసారు. కొత్తగా వచ్చిన జంతువులను ప్రొటోకాల్ ప్రకారం క్వారంటైల్ వ్యవధి ముగిసిన తరువాత సందర్శకులు చూసేందుకు ఎన్‌క్లోజర్లలో విడుదల చేయనున్నట్టు తెలిపారు.

విశాఖ జూపార్కుకు కొత్తగా వచ్చిన జంతువులు, పక్షులు

స్పీడ్ బ్రేకర్లను సరి చేయాలి

సిపిఎం, సిఐటియు నేతల డిమాండ్

ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద అసౌకర్యంగా, వాహనదారులకు ప్రమాదకరంగా రైల్వే అధికారులు వేసిన స్పీడ్ బ్రేకర్లను సరిచేయాలని సిపిఎం, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, కొణతాల హరినాథబాబు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. దీనివల్ల జరుగుతున్న అసౌకర్యాలను రైల్వేఅధికారులకు, ట్రాఫిక్ పోలీసులకు వివరించారు. స్పీడ్ బ్రేకర్లను సౌకర్యవంతంగా శాస్త్రీయ పద్ధతుల్లో వేయాలని డిమాండ్ చేశారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ ద్వారా భారీ బండరాళ్లతో వెళుతున్న లారీలు ఇటీవల బ్రిడ్జి కింద ఉన్న గడ్డర్లను ఢీకొట్టడం, భారీ ప్రమాదం తప్పడం, అనంతర పరిణామాలు నేపథ్యంలో రైల్వే అధికారులు అండర్ పాస్ బ్రిడ్జికి ఇరువైపులా పెద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్లను కనీస అవగాహన లేకుండా వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భారీ స్పీడ్ బ్రేకర్ల వల్ల గత రెండు రోజులుగా వాహనదారులు, బస్సులు, కార్లు తీవ్ర ఇబ్బందులు గురయ్యాయని పేర్కొన్నారు. దీనిపై ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేయడం, అధికారులకు ఫిర్యాదులు రావడంతో ఆ స్పీడ్ బ్రేకర్ల మధ్య ఉన్న ఖాళీలను కాంక్రీట్‌తో కప్పడం జరుగుతోందన్నారు. రైల్వే అధికారులు వేసిన స్పీడ్ బ్రేకర్లు కనీస అవగాహన లేకుండా రైల్వే ఇంజనీర్లు పర్యవేక్షణ లేకపోవడం, ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించకుండా సాధారణ మేస్త్రీలతో ఆగమేఘాల మీద వేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రైల్వే జిల్లా అధికారులు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన విధంగా రక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. భారీ బండరాళ్ల ఈ రోడ్డులో అనుమతించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శాశ్వత పరిష్కారాలు చూపాలి

రైల్వే గడ్డర్లను భారీ క్వారీ లారీలు ఢీకొట్టడం ఇది రెండోసారి. గతంలో గడ్డర్ను ఢీకొట్టడం, రైల్వే ట్రాక్ పాక్షికంగా దెబ్బతినడం, తూతూ మంత్రంగా అధికారులు ప్రజాప్రతినిధులు సందర్శించడం ప్రకటనలు చేయడం తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదు. ఢీకొట్టిన వారిపై నామమాత్రపు పెనాల్టీతో సరిపెడుతున్నారు. భారీ వాహనాలను యధాతథంగా పట్టణంలోకి అనుమతిస్తున్నారు. దీంతో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం అవుతూనే ఉన్నాయి, తక్షణమే శాశ్వత పరష్కారం చూపాలి అని జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, రైల్వే శాఖ, ట్రాఫిక్కు పోలీస్ అధికారులకు ప్రజా సంఘాల ప్రతినిధులు, వైసిపి నాయకులు విన్నవించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జాజుల రమేష్, ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు బొడ్డేడ అప్పారావు, డాక్టర్ చిన్నియాదవ్, ఆళ్ళ ప్రవీణ్ కుమార్, బండి అప్పారావు, బొడ్డు సోమరాజు, ఆడారి బుచ్చిరాము, బొబ్బిలి గోవిందరాజు, ముగడా అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి రామచంద్ర థియేటర్ దగ్గర ఉన్న అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి వద్ద ప్రజలు ఆగచాట్లు పడుతున్నారని అనకాపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ విల్లూరి పైడారావు శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైల్వే అండర్ బ్రిడ్జికి ఒక అడుగు తగ్గించి గడ్డర్స్ వేయించి ప్రజల ప్రాణాలు కాపాడవలసిందిగా, గుండాలు జంక్షన్ దగ్గర ఒకటి, రామచంద్ర థియేటర్ దగ్గర ఒకటి గడ్డర్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని కోరారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

పోలీసు స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి-చోడవరం : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం చోడవరం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్ కార్యకలాపాలు, పెండింగ్ కేసులు, రికార్డులు, వసతులు, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ నిర్వహణ, పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా ఉంచాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ వ్యవస్థలో ప్రతి కేసును ఎఫ్ఐఆర్ నుంచి కోర్టు డిస్పోజల్ వరకు పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఫిషింగ్, సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి డిఎస్పీ ఇ.శ్రీనివాసులు, చోడవరం ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్సైలు నాగ కార్తీక్, జోగారావు, ట్రైనీ ఎస్సై కమల భార్గవ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలో 'పోలీసు వెల్ఫేర్ డే' ను శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ, వృత్తి సంబంధిత సమస్యలను తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎస్‌పి తెలిపారు. రోజువారీ కఠిన విధులు నిర్వహించే సిబ్బందికి పూర్తి స్థాయి మద్దతు ఇవ్వడం, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సేవా అవసరాలపై నిరంతర శ్రద్ధ చూపడం తమ బాధ్యత అని తెలియజేశారు. సిబ్బంది సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. సిబ్బందిని వ్యక్తిగతంగా కలిసి, వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులకు వెంటనే పంపించారు.

1న 'లేబర్ కోడ్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : లేబర్ కోడ్స్, కార్మిక రంగంపై ప్రభావం అన్న అంశంపై డిసెంబర్ 1న సాయంత్రం ఐదున్నరకు ఎల్ఐసి యూనియన్ కార్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్టు ఐసిఈయు యూనియన్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య వక్తగా ఉత్తరాంధ్ర అభివద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ హాజరవుతారని, ఈ సెమినార్‌కు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఏజెంట్లు, కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు మరమ్మతు పనులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాలాబు గిరిజన పంచాయితీ రోడ్డుకు మోక్షం కలిగింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ పోడేల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద గంగవరం నుంచి వాలాబు వరకు గ్రామపంచాయతీ నిధులు 2 లక్షల రూపాయలతో శిథిలావస్థలో ఉన్న రోడ్డులో గోతులు పూడ్చి మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో పోడెలబుజ్జి, ఉప సర్పంచ్ సిహెచ్ సింహాచలం, పోడేల జనార్ధన్ దొర, పోడెల చైతన్య, ఏ చినబాబు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : స్థానిక సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై శుక్రవారం కశింకోటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎస్ఐలు కె. లక్ష్మణరావు, పీ.మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న పప్పల చలపతిరావు

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి అచ్యుతాపురం : మండలంలోని నునపర్తి గ్రామంలో శుక్రవారం వైసీపీ నాయకులు యాసవరపు పైడిమ నాయుడు, చిట్టిబాబు, శిరవరపు శ్రీనాథ్, మహాసవరపు శ్రీను కుటుంబాలకు చెందిన 40 మంది కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో రెడ్డి నగేష్ ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కండువాలు వేసి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు పీలా తులసీరాము, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు పల్లి వెంకటరావు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు లాలం భరత్, గొంప నరసింహనాయుడు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ యలమంచిలికి మార్చాలి

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : కొత్త రెవెన్యూ డివిజన్‌ను స్వాగతిస్తున్నామని, అయితే నక్కపల్లి కేంద్రంగా కాకుండా యలమంచిలి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వైసిపి యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జి కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సాంకేతిక కారణాలుతో యలమంచిలి కేంద్రంగా చేయడం కుదరకపోతే యలమంచిలి నియోజకవర్గం అనకాపల్లి ఆర్‌డిఓ పరిధిలోనే ఉంచాలని కోరారు. లేకుంటే ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దీనిలో భాగంగా డిసెంబర్ 1 సోమవారం కలెక్టర్‌కు అర్జీ ఇస్తామని, దీనికి అందరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేడ ప్రసాద్, బోదేపు గోవిందారావు, కొల్లి త్రినాథరావు, బెజవాడ నాగేశ్వరావు, గుప్తా, పిట్టా సత్తిబాబు, త్రినాథ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ధర్మశ్రీ

విద్యార్థులు చదువులో వెనుకబడకూడదు

ప్రజాశక్తి-చోడవరం : ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి చదువులో వెనుకబాటు ఉండకూడదు అన్న ఉద్దేశంతో పాఠశాలలవారీగా మండల విద్యాశాఖ అధికారులు ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులకు శుక్రవారం పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టారు. సిఆర్‌యమ్‌టిలు, డైట్ చాత్రోపాధ్యాయులు మండలంలోని 55 ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులు విద్యను అభ్యర్థిస్తున్న 1409 మంది విద్యార్థులను మండలంలో గల నలుగురు సి.ఆర్.యమ్.టిలు ,ఇద్దరు క్లస్టర్ ఉపాధ్యాయులు మరియు ఇద్దరు డైట్ చాత్రోపాధ్యాయులు మొత్తం ఎనిమిది మంది పరీక్షిస్తున్నారు. దీనిలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల విద్యాశాఖ అధికారులు పాండురంగారావు, సింహాచలము కేఎం నాయుడు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.లక్ష్మి, మార్తా, పూర్ణ, యమున పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : యూపీఎస్‌సీ సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూకు సిద్ధం కావాలనుకునే బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ గడువును డిసెంబర్ 03 వరకు పొడిగించినట్లు జిల్లా బిసి సంక్షేమ, సాధికారత అధికారిణి కె.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను పూర్తిచేసి సమర్పించేందుకు రెండు ఫోటోలు, విద్య, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్, ఫోన్ నంబర్ తప్పనిసరిగా జతచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులు డోర్ నెంబర్ 7/31-06-10, రఘు రామ కాలనీ, సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కాలేజీ వీధి, అనకాపల్లి చిరునామాకు సమర్పించాలని కోరారు. దరఖాస్తులపై మరింత సమాచారం కోసం 9885845743, 9494978777 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. 7వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత పొందిన వారికి ఏపీ స్టడీ సర్కిల్, బీసీ భవన్, విజయవాడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

డైట్‌లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ తయారీపై నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-అనకాపల్లి : డైట్ అటానమస్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఏపీ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ తయారీపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాల విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు మెలకువలపై తరచూ శిక్షణలు, వర్క్ షాపులను నిర్వహిస్తామని తెలిపారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పి పూర్ణ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డ్ తయారీలో విద్యార్థులకు ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె. గణేష్ ప్రసాద్ రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ వి.వెంకట ఫణిబాబు, డిప్యూటీ హెచ్‌ఓడి మిస్సెస్ బిటి అర్చన ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. శేషగిరి రావు పాల్గొన్నారు.

ఫుడ్ కోర్టు, లేజర్ స్క్రీన్‌ను అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆధునాతన రీతితో అభివృద్ధి చేసిన ప్రముఖ బౌద్ధ పర్యాటక క్షేత్రం బొజ్జన్నకొండ వద్ద పర్యాటకులకు అందుబాటులో హరిత రిసార్ట్స్ (ఫుడ్ కోర్ట్), లేజర్ స్క్రీన్ అందుబాటులోకి తేవాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బొజ్జనకొండ వద్ద నిర్మించిన రిసార్ట్ వద్ద నిరసన తెలియజేశారు. కార్యక్రమములో సంస్థ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, జిల్లా బుద్దిస్ట్ సొసైటీ ప్రతినిధి బండి అప్పారావు పాల్గొన్నారు.

3న ఆవేదన దీక్షను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : డిసెంబర్ 3న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన దీక్షను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వెఎన్.భద్రం డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ సంస్థ మోసానికి బలై 8 రాష్ట్రాలకు చెందిన 32 లక్షల మంది బాధితులు 11 సంవత్సరాలుగా అలుపెరిగిన పోరాటం చేస్తున్నారని, అయినా ప్రభుత్వాలు హామీలకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం అందక 600 మందికి పైగా ఆత్మహత్యలకు, గుండె పోట్లకు, పాల్పడ్డారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కరణం మాణిక్యాలరావు, మొల్లేటి గోపాల రమణ, జెర్రిపోతుల దుర్గారావు, ఎం చిన్నప్పారావు, కొణతాల శ్రీనివాసరావు, మత్తు సూరిబాబు, జి. వెంకటేశ్వరరావు, ఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బస్సుల సమగ్ర తనిఖీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : పాఠశాల విద్యార్థుల రవాణా భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా అనకాపల్లి జిల్లాలో శుక్రవారం విద్యా సంస్థలకు చెందిన బస్సులపై సమగ్ర తనిఖీలు చేపట్టామని జిల్లా రవాణా అధికారి జి మనోహర్ తెలిపారు. పాఠశాల బస్సులు అనుసరించవలసిన భద్రతా ప్రమాణాలు మోటార్ వెహికల్ చట్టం, బస్ బాడీ కోడ్ ప్రకారం పాటించబడుతున్నాయా లేదా అనే అంశాలను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ప్రత్యేక బృందాలు పరిశీలించినట్లు తెలిపారు. ఈ డ్రైవ్ కోసం మూడు ఎంవీఐ బృందాలు ఏర్పాటు చేసి జిల్లా పరిధిలో ఉన్న పాఠశాల బస్సులన్నింటినీ సూక్ష్మంగా పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తం 106 పాఠశాల బస్సులను తనిఖీ చేయగా, భద్రతా పరమైన లోపాలు ఉన్న 95 బస్సులకు నోటీసులు జారీ చేసి, పన్ను, ఫిట్నెస్ లోపాలు ఉన్న 4 బస్సులను సీజ్ చేసినట్లు జిల్లా రవాణా అధికారి వెల్లడించారు. రాబోయే వారం రోజుల పాటు పాఠశాల బస్సుల భద్రతపై ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇస్తున్న రవాణాశాఖ అధికారులు

విశ్రాంత ఎంఇఒ అచ్యుతరావు మృతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండల విశ్రాంత విద్యాశాఖాధికారి పెదపాటి అచ్యుతరావు (65) శుక్రవారం మధ్యాహ్నం అనకాపల్లి పట్టణం లక్ష్మీదేవి పేటలోని ఆయన స్వగృహంలో అకాల మృతి చెందారు. అనకాపల్లి, చోడవరం, బుచ్చయ్యపేట మండలాల విద్యాశాఖాధికారిగా, మామిడిపాలెం తదితర పలు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా, మండల ప్రత్యేక అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. అనంతరం ఆయన అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం జిల్లా స్థాయి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతదేహాన్ని వారి స్వగ్రామం పాలకొల్లు (మార్టేరు సమీపంలోని) తరలించారు. ఆయన మృతి పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, కార్యాలయ పర్యవేక్షకురాలు పార్వతి, సిబ్బంది ఘన నివాళులర్పించారు.

అచ్యుతరావు (ఫైల్‌ఫోటో)

ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా కృష్ణవేణి

ప్రజాశక్తి-దేవరాపల్లి : కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా దేవరాపల్లి మండలం, రైవాడకు చెందిన చల్లా కృష్ణవేణి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఈ పదవికి నియమించగా, బుధవారం ఆమె కాణిపాకంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం కృష్ణవేణి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రస్థాయి పదవిని చేపట్టిన కృష్ణవేణిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కృష్ణవేణికి పలువురు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కనకమహాలక్ష్మి సారె ఊరేగింపు

ప్రజాశక్తి - యలమంచిలి : స్థానిక ధర్మవరం వీధిలోని శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి సారె ఊరేగింపు మార్గశిర మాస శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు తమ ఇంటి వద్ద తయారు చేసిన పిండివంటలతో సారెలో పాల్గొని అమ్మవారికి సమర్పించారు. స్థానిక వాగ్దేవి కళాశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన సమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొఠారు సాంబశివరావు, కొఠారు కొండబాబు, నరేష్, తాటిపాకల నాని, ఎబిఎల్ రాజు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం మెయిన్ రోడ్డులో ఉన్న ఇరుకు మధుమ విస్తరణ చేయడానికి పనులు ప్రారంభమయ్యాయి. ఈ మధుమ వద్ద రోడ్డు చిన్నదిగా ఉండడం, రక్షణ గోడలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలకు వాహనదారులు గురయ్యేవారు. నేపథ్యంలో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు చేపట్టారు. ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. చోడవరం అనకాపల్లి రహదారి ఏడు అడుగుల మేర విస్తరణ చేస్తున్న నేపథ్యంలో చోడవరం వెంకన్నపాలెం మధ్యన ఉన్న రెండు మధుములు విస్తరణ చేయడానికి శుక్రవారం అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించారు.

బొత్సను కలిసిన రవికుమార్

ప్రజాశక్తి-సబ్బవరం : వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గండి రవికుమార్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బొత్సకు పూలగుచ్ఛం అందించి దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు శక్తివంచన లేకుండా వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు, రవికుమార్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రవికుమార్

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చెక్కు అందజేస్తున్న చలపతిరావు, బొండా జగన్ తదితరులు

ప్రజాశక్తి-యలమంచిలి : టిడిపి యలమంచిలి నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేశ్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 29 మందికి రూ.14,29,122 పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లె శివనారాయణ, పీలా తులసీరామ్, లాలం భరత్, ఆడారి మంజు, ప్రగడ రాజు పాల్గొన్నారు.

మునగపాక : మునగపాక గ్రామానికి చెందిన మోసా రాజేష్‌కు రూ.41,300 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎలమంచిలి టిడిపి కార్యాలయంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థాన డైరెక్టర్ బిల స్రవంతి, దాడి శివ, బిలా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఫోటో: చెక్కును అందజేస్తున్న టిడిపి నేతలు

అచ్యుతాపురం : సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను వెదురువాడ గ్రామంలో శుక్రవారం కారుకొండి లక్ష్మి బి.లక్ష్మిలకు రెండు చెక్కులను గ్రామ సర్పంచ్ కొయ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజేష్ వర్మ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కొయ్య మహాలక్ష్మి, సీర శ్రీనివాస్, కిల్లాడి బాబూజీ, వి శ్రీను కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : కసింకోట మండలానికి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. కసింకోట మండలం లబ్ధిదారునికి 61,471 రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కును స్వయంగా అందజేశారు.

ఎమ్మెల్యే ప్రజా దర్బార్

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని రైవాడ జలాశయ అతిథిగృహం వద్ద నిర్వహించారు. పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే మాట్లాడారు. మొత్తం 55 దరఖాస్తులు వచ్చాయి. వాటన్నిటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, శరకాన సూర్యనారాయణ, పూడి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యిత్తంశెట్టి సన్యాసి నాయుడు, బొండా జగన్నాథం, రాజాన రమేష్ కుమార్, దూళి రంగనాయకులు, గొర్లి శివన్నారాయణ మూర్తి, పీలా తులసిరామ్, లాలం శ్రీ భరత్, ప్రగడ రాజు , మామిడి శివ అప్పారావు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట హైస్కూల్‌కు చెందిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు 32 మందికి శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెచ్.ఎం. వై.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించే కార్యక్రమాలు ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ రాజు, గైడ్ కెప్టెన్ కౌసల్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో రెండు డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు 3 లక్షలతో కడియం తాతీలు ఇంటి నుండి యర్రమశెట్టి నరసింగరావు ఇంటి వరకు, కోటె తలుపులమ్మ ఇంటి నుండి కలగ నానాజీ ఇంటి వరకు డ్రైనేజ్ పనులు చేస్తున్నట్లు చెప్పారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ గున్నయ్యనాయుడు

మాట్లాడుతున్న ఎస్ఐ ప్రసాదరావు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-మునగపాక : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై పి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని నాగులపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలు కూడా నాశనం అవుతున్నాయని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు తీవ్రమవటంతో పాటుగా చదువు, ఉద్యోగాలు కోల్పోవడం, కుటుంబ బంధాలు దెబ్బతిని దూరాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కశింకోట : మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా గంటా యువసేన ఆధ్వర్యంలో పల్లపు సోమవరం గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వారోత్సవాలు భాగంగా ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కడిశెట్టి నరసింహారావు ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, సైనాంశెట్టి రమణారావు, ముక్క మల వెంకట్రావు, జెర్రిపోతుల నూకనాయుడు, గొంతిన గంగాధర్, ఉగ్గిన నాయుడు బాబు, ప్రదీప్, నారిపల్లి ప్రసాద్, వైద్యులు పాల్గొన్నారు

రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : గ్రామాల్లో ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. మండలంలోని గున్నెంపూడిలో రూ.10 లక్షల టీటీడీ నిధులతో రామాలయం నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాలయం అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి దొండా రాంబాబు, ఎంపిపి డి.నాగేశ్వరి దేవి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు, మాజీ ఎంపీపీ ఎంవీవి సత్యనారాయణ, మచ్చకర్ల నాయుడు, సర్పంచ్ ముచ్చకర్ల హరిణి అప్పారావు, ఎంపీటీసీ సుశీల, మాజీ ఎంపీటీసీ కాసులమ్మ పాల్గొన్నారు.

పాఠశాలకు విద్య, క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు సైన్స్ టీచర్స్ టి.రాంబాబు సౌజన్యంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ 1986-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు విద్య, క్రీడా సామాగ్రిని అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ యస్‌వి రమణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రఘురామ్ హోండా డీలర్ స్వరూప్ ఇండస్ట్రీలిస్ట్‌లు, 'పే బ్యాక్ టు సొసైటీ' కార్యక్రమంలో భాగంగా విలువైన 10 ఫ్యాన్లు, 100 వాట్స్ సామర్థ్యం గల రెండు సోలార్ లైట్లు, నాలుగు వాలీబాల్లు రెండు నెట్లు, ఐదు టెన్నికాయిడ్ రింగ్స్ సుమారు 40,000 వేల రూపాయల సామాగ్రిని పాఠశాల అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.చిరంజీవి, కే. గోవిందరావు, పి.సత్యనారాయణ, పార్థసారథి, జానకిరామ్, పిడిసిఎల్ఎన్ ప్రసాద్, పిఇటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీని అడ్డుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, తరలింపు వ్యవహారంపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి స్పందించారు. ఇసుక దోపిడీని అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. స్థానిక వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' ఆయన మాట్లాడుతూ ఇసుకను పేద ప్రజల ఇళ్ల నిర్మాణం కోసం ధైర్యంగా, ఎంతైనా వాడుకోవచ్చని, అయితే అది మాడుగుల సరిహద్దులు దాటకూడదు అని తేల్చి చెప్పారు. ఎవరైనా సరే, పై నుంచి వచ్చి గుండాయిజం చేసి, లారీలు, ట్రాక్టర్లు ఎక్కించి ఇసుకను అక్రమంగా అర్బన్ ప్రాంతాలకు తరలించాలని చూస్తే ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, సచివాలయ అధికారులకు ఇప్పటికే తాను ఆదేశాలిచ్చినట్లు చెప్పారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

అనకాపల్లిలో నివాళి అర్పిస్తున్న మహిళలు

ప్రజాశక్తి-అనకాపల్లి: మహిళల ఉద్ధరణకు పాటుపడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లి దొడ్డి రామానాయుడు భవనంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే రాత్రి బడులు నిర్వహించడం, మహిళలకు చదువు నేర్పించడం, వితంతు వివాహాలు జరిపించారని తెలిపారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పించి దళితపేటలో బడుగు బలహీన వర్గాల మహిళలందరికీ చదువు నేర్పించమని చెప్పడంతో ఆమె దళితపేటలో ఉన్న మహిళలు చదువులు నేర్పించారన చెప్పారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ఆఫీసు బేరరు వాణిశ్రీ, సుభాషిని, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట బాలికల హైస్కూల్‌లో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 198వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి మాట్లాడుతూ కులం, వర్గం, ప్రాంతం, లింగం తదితర వివక్షతలకు ఆవిద్య కారణమని భావించి తన భార్య సావిత్రిని చదివించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నేత రాజేశ్వరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చుతాపురం : అచ్చుతాపురం మండల కాంప్లెక్స్‌లో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ రాము, పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షురాలు సూర్యలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, కొండబాబు, గణేష్ పాల్గొన్నారు.

సీతమ్మధార :జివిఎంసి 45 వ వార్డు అక్కయ్యపాలెం ఎఎస్ఆర్ నగర్ లో శుక్రవారం ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే వర్ధంతి సభ నిర్వహించారు.. పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు ఆర్ఎన్.మాధవి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్. రాజు మాట్లాడుత . 18 వ శతాబ్దం లోనే మహిళలకు విద్యా హక్కు సాధనకు, బాల్య వివాహాల నిర్మూలనకు, దళితులు, అణగారిన వర్గాల హక్కులకు,

సీతమ్మధారలో నివాళులర్పిస్తున్న నేతలు

మహిళల అభ్యున్నతికి జ్యోతిబా పూలే విశేషమైన కృషి చేశారని కొనియాడారు. మహిళలకు విద్యాహక్కు, ఓటు హక్కు సాధించుకోవడానికి పూలే చేసిన ముఖ్య భూమిక పోషించారన్నారు. కార్యక్రమంలో కాలనీ అద్యక్షులు గౌరీష్ జోన్ నాయకులు ప్రకాష్, లక్ష్మీ పతి, కోటి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : మహాత్మా జ్యోతిరావు పూలేకు విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ నివాళు లర్పించారు. శుక్రవారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని గ్రీన్ పార్క్ జంక్షన్‌లోగల ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతికి పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బిసి సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, ఇతర అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలేకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంపిఎం

ముగిసిన గ్రామ సంఘాల శిక్షణ

ప్రజాశక్తి-రావికమతం:మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన గ్రామ సంఘాల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందని ఎపిఎం ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎం మాట్లాడుతూ, వార్షిక ప్రణాళికపై నాలుగు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. సంఘాల పనితీరు, అభివృధి నిర్మాణం, ఆర్థిక సుస్థిరత, స్థిర జీవనోపాదులు మెరుగుపర్చు కోవడం, ఆర్థిక స్వావలంబం, స్త్రీనిది, గ్రామనిధి, ఉన్నతి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేకును తినిపిస్తున్న టిడిపి నేతలు

ఘనంగా రమేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నక్కపల్లి:తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, మనం ట్రస్ట్ చైర్మన్ గట్టెం రమేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం నక్కపల్లి లో హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఐటీడీపి టీం సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసారు. టిడిపి శ్రేణులు, ఐటీడీపి టీం సభ్యులు రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాస్, పాయకరావుపేట పార్టీ మండల శాఖ అధ్యక్షులు చించలపు పద్దు, టౌన్ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు,సీనియర్ నాయకులు కురందాసు నూకరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, ఐటీడీపీ పాయకరావుపేట అధ్యక్షులు గంట్యాడ రమేష్, గణేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ తల్లి మృతి పట్ల నగేష్ సంతాపం

ప్రజాశక్తి-పాయకరావుపేట:అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ మృతి పట్ల ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా తోట నగేష్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి విశేష కృషి చేసిన రత్నమ్మ మృతి బాధాకరమన్నారు. ఎంపీ సీఎం రమేష్ కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పాకలపాడులో జరుగుతున్న పారిశుద్య పనులను శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించారు. ఇంటి వాడకం నీరు రోడ్డు మీదకు రావటాన్ని గమనించి పలు సూచనలు చేశారు. ప్రతీ రోజు పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్లపై ప్రజలు చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

గ్రైండర్ ఇస్తున్న దాతలు

ఆలయానికి గ్రైండర్ వితరణ

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలోని ఎం. కోడూరు గ్రామంలో మోదమాంబ అమ్మవారికి అదే గ్రామంలో ఉన్న భక్తులు స్వాములు, భవానీలకు అల్పాహారం ఏర్పాటుకు అవసరమైన 20 వేలు రూపాయలు విలువచేసే గ్రైండర్ ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, శివ భక్తులు పాల్గొన్నారు.

గెలుపొందిన జట్టు

ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-రోలుగుంట:మండల స్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో కెప్టెన్ బండారు సూర్యనారాయణ మాస్టర్ టీమ్ గెలుపొందింది. వీరిలో బెస్ట్ ప్లేయింగ్ కెప్టెన్‌గా బండారు సూర్యనారాయణ అవార్డు దక్కించుకున్నారు. వీరిలో బెస్ట్ బౌలర్‌గా భాస్కర్ ఎంపికయ్యారు. బెస్ట్ బ్యాట్స్‌మేన్‌గా, మెన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గెడ్డం ప్రకాష్ ఎంపికయ్యారు.

వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించొద్దు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో గొడిచెర్ల కొత్తూరు వద్ద రైల్వే బ్రిడ్జి కిందన వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మెరక గ్రామాల ప్రజలు కోరారు. రైల్వే ట్రాక్ దగ్గర బ్రిడ్జి మరమ్మతు పనులు చేపడుతున్నారు. మెరక గ్రామాలైన డొంకాడ, గొడిచెర్ల, జి.జగన్నాధపురం, సిహెచ్ కొత్తూరు, చీడిక, ముకుంద రాజుపేట, దోసలపాడు అగ్రహారం గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి కింద నుండి వాహనాలతో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా రైల్వే శాఖ సిబ్బంది బ్రిడ్జి మరమ్మతు పనులు చేపడుతున్నారు. కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ తదితర నాయకులు పని ప్రదేశంలో పనులు పరిశీలించారు. ఇలా పనులు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని,

పనులు పరిశీలిస్తున్న టిడిపి నేతలు

యధావిధిగా వాహనాలు రాకపోకలు సాగించే విధంగా పనులు చేపట్టాలని రైల్వే శాఖ సిబ్బందిని కోరారు. సమస్యను హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానేపల్లి రాఘవ, ప్రగడ మాణిక్యం, ప్రగడ బుజ్జి, దార్ల నాగరాజు, రాజు పాల్గొన్నారు.

ఓట్ చోరీపై పోరాటం

ఎఐసిసి జాయింట్ సెక్రటరీ సుశాంత్ మిశ్రే

ప్రజాశక్తి-మాడుగుల:దేశంలో అట్టడుగును ఉన్న పేదలకు అండగా కాంగ్రెసు పార్టీ పని చేస్తుందని, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేద ప్రజలు కోసం భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారని ఎఐసీసీ జాయంట్ సెక్రటరీ సుశాంతమిశ్రే అన్నారు. నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులుతో మాడుగులలో నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ సమన్వయ కర్త పడాల కొండలరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అట్టడుగు నాయకులు, కార్యకర్తల సలహ మేరకు జిల్లా అధ్యక్ష పదవికి మంచి యువ నాయకత్వంను ఎన్నుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్టీకి ప్రజలలో దేశవ్యాప్తంగా మంచి ఆధరణ ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు .చోరీకి గురవుతుందని, దీనిపై పలు అనుమానాలున్నాయని, పోరాటం

మాట్లాడుతున్న జాయింట్ సెక్రటరీ

చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ మేడా సురేష్, డిసీసీ కోఆర్డినేటర్ మీసాల సుబ్బన్న, జిల్లా ఎబీసీ సెల్ చైర్మన్ బొంతు రమణ, అనకాపల్లి పార్లమెంట్ పరిశోధన సమన్వయ కర్త బోయిన బానుమూర్తి యాదవ్, మాడుగుల -కాంగ్రెసు పార్టీ సమన్వయ కర్త పడాల కొండలరావు పాల్గొన్నారు.

తుపాన్ హెచ్చరికలతో ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి-గొలుగొండ:బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండం బలపడి తుపాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లోని అన్నదాతలో కలవరం మొదలైంది. ఇటీవల తుపాన్ నుంచి గట్టెక్కడంతో ఊపిరిపీల్చుకున్న రైతులు ఇప్పుడు వరి పంట చివరి దశలో ఉన్న సమయంలో వర్షాలు కురుస్తాయని ప్రకటనలతో భయపడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు, గాలులు వీస్తే వరి చేను నేల కొరిగి తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఏషియన్ పెయింట్స్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:ఇంటికి అందం ఏషియన్ పెయింట్స్ సంస్థ ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో డిజైన్ ఆధారిత ఎక్స్ పీరియన్షియల్ స్టోర్లను ప్రారంభించిందని, అందులో భాగంగా విశాఖపట్నంలో కూడా కొత్త స్టోర్ ను ప్రారంభించినట్లు ఏషియన్ పెయింట్స్ సిఈవో అమిత్ సింగిల్ తెలిపారు.ఇది ఈ ప్రాంతంలో పెయింట్, డెకర్ బ్రాండ్ ఏర్పాటు చేసిన అతిపెద్ద రిటైల్ నెట్వర్క్ గా నిలుస్తుందన్నారు. వినియోగ దారులకు ప్రపంచస్థాయి డెక్కర్ అనుభవాలను మరింత చేరువ చేయాలన్న తమ లక్ష్యాన్ని ఇది రుజువు చేస్తుందన్నారు. ఇంటి యజమానులు, ప్రొఫెషనల్ పెయింటర్లు ఇద్దరికీ రంగులు, టెక్చర్లు, వాల్ పేపర్లు, వుడ్ ఫినిష్ వంటి వాటిని ప్రత్యక్షంగా చూసి ఎంపిక చేసుకుని అవకాశం లభిస్తుందన్నారు. హైదరాబాదులో ఇప్పటికే 44 స్టోర్స్ ఉన్నాయని మరో నాలుగు కొత్తగా వస్తున్నాయన్నారు.

'బ్రెస్ట్ ఫీడింగ్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: కెజిహెచ్ ఎన్ఐబిసియు వార్డులో తల్లుల కోసం ప్రత్యేక బ్రెస్ట్ ఫీడింగ్ యూనిటు వైజాగ్ లేడీస్ సర్కిల్ 201, వైజాగ్ రౌండ్ టేబుల్ 77,టాంజెంట్ 34 సంస్థలు ఉమ్మడిగా ప్రారంభించాయి.లేడీస్ సర్కిల్ ఇండియా చొరవతో రూపొందించిన ఈ 'ప్రాజెక్ట్ ఆయుస్మాన్' కార్యక్రమంలో భాగంగా, ఆర్కిటెక్ట్ అభిజ్ఞ గ్రాండ్ రూపకల్పన చేసిన ఈ యూనిట్ లో మూసిన తలుపులతో కూడిన ప్రత్యేక గది, కూర్చునే స్థలం, శిశువుల డయాపర్లు మార్చేందుకు టేబుల్, లైట్లు, ఫ్యాన్ల సౌకర్యాలు కల్పించారు. తల్లులు తమ శిశువులకు పాలు పట్టించేటప్పుడు లేదా డయాపర్లు మార్చేటప్పుడు అవసరమైన గోప్యతను అందించడమే ఈ యూనిట్ ముఖ్య ఉద్దేశ్యమని, యూనిట్స్ ను శుక్రవారం అధికారికంగా ప్రారంభించిన కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్స్ విభాగం హెచ్ఓడి డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రొఫెసర్ జి.రత్నకుమారి, ప్రొఫెసర్ ఎం.చౌదరి బాబు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని బుచ్చంపేట గ్రామ పంచాయతీకి సంబంధించి రోలుగుంట మండల వీర మహిళా అధ్యక్షురాలు అనిమిరెడ్డి మహేశ్వరి రమణ సుమారు లక్ష 50 వేల సొంత నిధులతో తాండ్ర పాపారాయుడు విగ్రహం ఏర్పాటు చేశారు. తొందరలో మిగతా కార్యక్రమాలు పూర్తి చేసి విగ్రహావిష్కరణ కార్యక్రమం పెట్టడం జరుగుతుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదట బొమ్మ కావటం, ఉత్తరాంధ్రలో పెద్ద బొమ్మ కావడం విశేషం.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాల్గో వార్డు కాపులుప్పాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని 11 కెవి గ్రేహౌండ్స్ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ మూడో జోన్ ఆపరేషన్స్ విభాగం ఇఇ బి.సింహాచలం నాయుడు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గో వార్డు చిన మంగమారి పేట, తిమ్మాపురం,గొల్లల తిమ్మాపురం, గ్రే హౌండ్స్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు

మాధవధార : ఎపిఇపిడిసిఎల్ రెండో జోన్ ఆపరేషన్స్ విభాగం పరిధిలోని ఎస్ఎస్‌టిఎల్ సెక్షన్ సీతన్న గార్డెన్స్, కళింగనగర్ ఫీడర్ పరిధిలో 29న శనివారంఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు ఒప్రకటనలో తెలిపారు.మాధవధార, కళింగ నగర్, మాధవధారకు వెళ్లే ప్రాంతం, ఎంఎన్ఆర్ పార్క్, సీతన్న గార్డెన్స్, ఉడా కాలనీ, ఎన్ఎడి, కరసా పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాపారులపై కేసు నమోదు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:తూనిక యంత్రాల్లో తేడాలు, వస్తు విక్రయాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్న ఐయిదుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని లీగల్ మెట్రోలాజి అనకాపల్లి అసిస్టెంటు కంట్రోలర్ రామచంద్రయ్య తెలిపారు. అరుకు సంతబయలు కేంద్రంగా శుక్రవారం జరిగిన సంతలో తనిఖీలు చేపట్టారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీ ఎం.శ్రీ భరత్

మాట్లాడుతున్న ఎంపి భరత్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: ప్రతి నియోజక వర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని విశాఖ ఎంపి ఎం.శ్రీ భరత్ సూచించారు. దక్షిణ నియోజకవర్గం ప్రభుత్వ మహిళల కాలేజీ వద్ద శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి శ్రీ భరత్ మాట్లాడుతూ, ఐటీ, ఆటోమొబైల్, కెమికల్ ఫార్మసీ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తు న్నాయన్నారు. అన్ని కంపెనీల వారు మంచి జీతాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఐదు ఆరు సంవత్సరాలుగా యువతకు ఉద్యోగ సాధనలో స్టెబిలిటీ కనబడటం లేదన్నారు. యువత జాయిన్ అయి మరలా కంపెనీలు మారిపోతున్నారన్నారు. ఎంపికైన వారికి కంపెనీలు మరల క్రమశిక్షణ నైపుణ్యంలో శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ప్రతి కంపెనీకి పనిచేసే నైపుణ్యం కలిగిన వారు అవసరం అన్నారు. గత జాబు మేళాలో 700 మంది పాల్గొంటే, 240 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని చెప్పారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో రెండవ జాబ్ మేళా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే ధ్యేయంతో ఉందన్నారు. చిన్న కంపెనీలు అయినా చేరితే నైపుణ్యం పెరుగు తుందన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ (డెవలప్మెంట్ అండ్ ట్రెనింగ్ ఆఫీసర్)టి. చాముండేశ్వరరావు, ఉమెన్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల వన సమారాధన

హాజరైన జర్నలిస్టులు

ప్రజాశక్తి-ఆనందపురం: భీమిలి నియోజకవర్గంలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం, తగరపువలస మండలాల జర్నలిస్టులు శుక్రవారంఉల్లాసభరిత వాతావరణంలో వనసమారాధనలో పాల్గొన్నారు. ఆనందపురం మండలం గిడిజాలలో మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ఎస్టేట్ ప్రాంగణంలో జర్నలిస్టుల వన సమారాధన జరిగింది.. క్రికెట్, వాలీబాల్ ఆటలతోపాటు నృత్యాలతో మీడియా ప్రతినిధులు సందడి చేశారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త, స్వచ్ఛంద సేవకుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ (బోస బాబు), శొంఠ్యాం పిఏసిఎస్ చైర్మన్ గన్ రెడ్డి స్వామి నాయుడు, కుమారస్వామిలను సన్మానించారు కార్యకరమంలో బిజెపిఇ కార్యవర్గ ప్రతినిధులు బోని ఈశ్వర్‌కుమార్, దొంతల శ్రీనివాసరావు, రౌతు నాగరాజు, డబ్బీరు విజయ్ కుమార్,రెడ్డి వెంకట లక్ష్మణ, కోల శివప్రసాద్, కోరాడ సూరిబాబు పాల్గొన్నారు.

ఎపిఎఫ్‌డిసిని పరిరక్షించాలి

ప్రజాశక్తి -పాడేరు : పాడేరు ఏజెన్సీలో కాఫీ తోటల పెంపకం నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థను మరింత పటిష్టం చేసి పరిరక్షించాలని కాఫీ కార్మికులు, సిఐటియు నాయకులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, ను కోరారు. శుక్రవారం ఈయన మండలంలోని మినుములూరు కాఫీ ఎస్టేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాఫీ కార్మిక సంఘం (సిఐటియు) ప్రతినిధులు ఎండి శ్రీధర్ తో భేటీ అయ్యారు. కార్మిక ప్రతినిధులు ఎల్.సుందర్రావు కార్మికులతో మాట్లాడిన ఆయన కూలీ రేట్లు, పండ్ల సేకరణ రేట్లు పెంచామని వెల్లడించారు. 2024 నవంబర్ లో జరిగిన చర్చల ఒప్పందం మేరకు సంస్థ ఎస్టేట్ ల పరిధిలో 35 మంది హెల్పర్స్ ను నియామకం చేయాలని కోరగా, సంస్థ రక్షణ కోసం కింద స్థాయి సిబ్బందిని నియమించడానికి సంసిద్ధంగా ఉన్నామని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సంస్థ రక్షణ కోసం తాము కట్టుబడి ఉన్నామని సిఐటియు ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జ్యోతి, డివిజనల్ మేనేజర్ కృష్ణబాబు, రత్నదీపిక అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్లు, కార్మికులు వసంత కుమారి,వరలక్ష్మి, దేవి, పద్మ, లక్ష్మిమణి కార్మికులు పాల్గొన్నారు.

విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: డిసెంబర్ 9 నుండి 11 వరకు సెయింట్ ఆంథోనీ ఓల్డ్ తెలుగు ప్రైమరీ స్కూల్ లో జరిగే "విశాఖ బాలోత్సవం 3 వ మెగా చిల్డ్రన్స్ ఫెస్టివల్" పోస్టర్ ను శుక్రవారం జివిఎంసి కమీషనర్ కేతన్ గార్గ్ చేతులమీదుగా కమీషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. . ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జి.ఎస్. రాజేశ్వరరావు, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు పి. లచ్చిరాజు, జి.వి.రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఈసారి బాలోత్సవాన్ని విశాఖ వ్యాలీ రోటరీతో కలిసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కలెక్టర్, జివిఎంసి కమీషనర్, డిఈఓతో బాటు నగరంలోని 56 మంది ప్రముఖులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలోత్సవం బుక్ లెట్స్ ను, కార్యకర్తలు 300 స్కూల్స్ కు తీసుకు వెళ్లి అందించడం జరిగిందని, స్కూల్స్ నుండి ఎంట్రీఫారాలు నింపి తిరిగి పంపే ప్రక్రియ ప్రారంభమయ్యిందన్నారు. గత సంవత్సరం బాలోత్సవంలో 8 వేల మంది పిల్లలు పాల్గొన్నారని, ఈసారి ఇంకా ఎక్కువ స్కూళ్ల నుండి పిల్లలు పాల్గొనే అవకాశం వుందని తెలిపారు.డిసెంబర్ 9 న జరిగే ప్రారంభ సభ కు ముఖ్య అతిధిగా హాజరు కావాల్సిందిగా ప్రతినిధివర్గం కమీషనర్‌ని కోరింది.

ఆవిష్కరిస్తున్న జివిఎంసి కమీషనర్ కేతన్ గార్గ్

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు
షష్టిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాధవధార	9490099675
పాడేరు	9490099142		
రంపచోడవరం	9440165617		